# ఎల్‌నినో ముప్పును ఎదుర్కోవాలంటే పంటమార్పిడి తప్పనిసరి






మంగళవారం 28 జూలై 2026 పేజీలు : 8

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.

# సింగరేణి భవిష్యత్ కోసం సమిష్టి పోరాటం



**12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి**

**ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్**

**శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్‌టీయూసీ కోర్ కమిటీ ముఖ్య సమావేశం**

సింగరేణి భవిష్యత్ కోసం సమిష్టి పోరాటం చేయాలని, అలాగే 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు .సింగరేణి సంస్థ ప్రస్తుత పరిస్థితులు, సంస్థ విస్తరణ, నూతన బొగ్గు గనుల సాధన, పెండింగ్ హామీల అమలు, 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు ఏర్పాటు

# సింగరేణిలో దామోదర్ రావు సేవలు మరువలేనివి



సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో విశిష్ట సేవలు అందించిన జీఎం (ఈ అండ్ ఎం), సెంట్రల్ వర్క్‌షాప్స్ (కార్పొరేట్) ఎన్. దామోదర్ రావు సేవలు మరువలేనివని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు. ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న ఎన్. దామోదర్ రావు సోమవారం శ్రీరాంపూర్ ఏరియాను సంద ర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో ఈ అండ్ ఎం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం పదవీ విరమణ సందర్భంగా ఎన్. దామోదర్ రావును శాలువా కప్పి, పూలమొక్క అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో ఎన్. దామోదర్ రావు వివిధ బాధ్యతల్లో సమర్థవంతం గా పనిచేసి విశేష సేవలు అందించారని ప్రశంసించారు.

# చించోలి (బి)లో 'నషా ముక్త్ అభియాన్' అవగాహన ర్యాలీ నిర్వహణ

**సారంగాపూర్, జూలై 27,ప్రజా జ్యోతి** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏజీ కళాశాల, ఆదిలాబాద్‌కు చెందిన బీఎస్సీ (అగ్రికల్చర్) నాలుగో సంవత్సరం విద్యార్థినులు సాయి లహరి, ప్రత్యూష, తేజస్విని, శిరీష, అక్షయ ఆధ్వర్యంలో, మండల విద్యాధికారి బి. మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. మునీందర్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ కె. అన్నపూర్ణ సహకారంతో జెడ్పీహెచ్ఎస్ చించోలి (బి)లో 'నషా ముక్త్ అభియాన్' (మాదకద్రవ్యాల నిర్మూలన)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామ ప్రధాన వీధుల గుండా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన



ర్యాలీ నిర్వహించి ప్రజలకు సందేశం అందించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు యువతలో మంచి మార్పుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్ల పంపిణీ

**బోథ్, జూలై 27 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల గ్రామ పంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్లను సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో విధులు నిర్వహించే క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పంపిణీ చేసినట్లుగా పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం కోసం పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, ఏపీఓ జగ్దేరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 60 ఏళ్లు పైబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలి



**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సుధాముల్లా హరికృష్ణ**

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** 60 ఏళ్లు పైబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సుధాముల్లా హరికృష్ణ డిమాండ్ చేశారు .మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్‌కు సోమవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు శు ధ్ధమల హరికృష్ణ మాట్లాడుతూ, గత తొమ్మిది నెలలుగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 60 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, విధి నిర్వహణలో ఉండగా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి ఇవ్వాలని, అనారోగ్య కారణాలతో విధులు నిర్వహించలేని కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. అలాగే జీవో నెం.69 పేరుతో కార్మికుల వేతనాల్లో ఒక వెయ్యి కోత విధించకుండా ప్రస్తుతం అమలులో ఉన్న వేతనాలనే కొనసాగించాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులకు రెయిన్‌కోట్లు అందించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ అంశాలపై ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆయనకు కాంట్రాక్టు కార్మిక సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాగర్, శ్రీనివాస్, కోకిల సదీ, కుంటాల రాయమల్లు, కుమార్, వెంకటేష్, ఆవుల శ్రీనివాస్, సుధాకర్, రాజేశం, వెంకటి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యారమూర్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్




**సారంగాపూర్,జూలై 27:ప్రజా జ్యోతి** ప్యారమూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాకునూరి వరలక్ష్మి సాయన్న , గ్రామ కార్యదర్శి మహేందర్ సింగ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# చోరీ చెరసాలకు

- ఇంటి తాళం పగులగొట్టి నగదు చోరీ
- చోరీ ని ఛేదించిన బోథ్ పోలీసులు
- నిందితుడి నుంచి రూ.5 వేల నగదు స్వాధీనం
- బోథ్ ఎస్ఐ విపురుషోత్తం




**బోథ్, జూలై 27 (ప్రజా జ్యోతి)**బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళం పగులగొట్టి నగదు చోరీ చేసిన నిందితుడిని బోథ్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి. పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాల ప్రకారం ఈ నెల 24వ బోథ్ మండల కేంద్రంలోని న్యూ కాలనీలో ఓ ఇంటికి తాళం వేసి పనికి వెళ్లగా, సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టబడినట్లు బాధితులు గుర్తించినట్లుగా పేర్కొన్నారు. తర్వాత రోజు ఇంట్లోని పెట్టెలో దాచిన రూ.5,000 నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఈ నెల 26వ తేదీన బోథ్‌లో కృష్ణకాంత్ జాధవ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లుగా తెలిపారు. సదరు వ్యక్తి నేరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిపారు. ముఖ్యంగా తనకు కూలీ పనితో వచ్చే డబ్బు సరిపోక తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే ప్రజలు తమ ఇళ్లకు బలమైన తాళాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పును ఎదుర్కోవాలంటే పంటమార్పిడి తప్పనిసరి

**ఆరుతడి, ఉద్యానవన, ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి**

**చిట్యాల రైతు వేదికలో జిల్లా స్థాయి విత్తన మేళా ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 27 ,( ప్రజాజ్యోతి ).**ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు పంటమార్పిడి విధానాలను అవలంబించి, తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన జిల్లా స్థాయి విత్తన మేళాను కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విత్తన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి రైతులకు పత్తి, కూరగాయలు తదితర పంటల నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాలను సంరక్షిస్తూ తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమని, ప్రభుత్వం కూడా ఈ పంట సాగును ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 8,751 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, ఈ ఏడాది 1,600 ఎకరాల లక్ష్యానికి ఇప్పటికే 1,670 ఎకరాలకు సంబంధించిన నాన్-సబ్సిడీ మొత్తాన్ని రైతుల నుంచి సేకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది 5,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులు అవసరానికి మించి రసాయనిక ఎరువులు వినియోగించకుండా, నేల పరీక్షల ఆధారంగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. భూసారాన్ని కాపాడేందుకు నానో యూరియా వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి రమణ, సర్పంచ్ సుప్రియ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణహితంగా రాష్ట్ర గ్రీన్ కోర్ డైరెక్టర్ ఉద్యోగ విరమణోత్సవం





**పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు**

**మంచిర్యాల, జూలై 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ గ్రీన్ కోర్ రాష్ట్ర డైరెక్టర్ డా. డబ్ల్యూ.జి. ప్రసన్నకుమార్ ఉద్యోగ విరమణోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లోని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆడిటోరియంలో ఆదివారం రాత్రి పర్యావరణహితంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రస్తుత, మాజీ జిల్లా పర్యావరణ విద్య సమన్వయ అధికారులు, జిల్లా సైన్స్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై డా. ప్రసన్నకుమార్ దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, డా. ప్రసన్నకుమార్ అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌తో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల అభ్యర్థులకు శిక్షణ అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన తెలంగాణకు గర్వకారణమైన వ్యక్తిగా ప్రశంసించారు. పీసీబీతో పాటు వివిధ శాఖల అధికారులు ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమాన్ని పూర్తిగా పర్యావరణహితంగా, ఆదర్శవంతంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. రాష్ట్రస్థాయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంచిర్యాల జిల్లా మాజీ గ్రీన్ కోర్ సమన్వయాధికారి గుండేటి యోగేశ్వర్ కీలక పాత్ర పోషించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులను సమన్వయం చేయడంతో పాటు ఐదు అడుగుల మెగా సన్మాన పత్రాన్ని రూపొందించి, సభ నిర్వహణలో విశేష సేవలందించారు. ఈ కార్యక్రమంలో పీసీబీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. నాగేశ్వరరావు, డా. ప్రసన్నకుమార్ జీవిత భాగస్వామి డా. సుమమాలిని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గుండేటి యోగేశ్వర్, కంటె నర్సయ్య, భాస్కర్, మోహన్‌రావు, కిరణ్, గాంధారి ప్రభాకర్, టి. మాధవి, ఎన్. మాధవరెడ్డి, గ్రీన్ కోర్ రాష్ట్ర ప్రాజెక్ట్ ఆఫీసర్లు విద్యాసాగర్, రాధిక, రాజశేఖర్, ధర్మేందర్, శాంతికుమార్, శ్రీధర్ తదితర అధికారులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల దరఖాస్తుకు ఆహ్వానం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూలై 27, (ప్రజా జ్యోతి)**నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ మహాత్మ జ్యోతిబాపూ రావు పూలే బాలికల పాఠశాలలో శనిటరీ పోస్టు( 1) మహిళ కు కాంట్రాక్టు పద్ధతి లో దరఖాస్తులు కోరాబడుచున్నవి. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్, పాన్ కార్డు, 2 పాసుఫోటో సైజు ఫోటోలు తీసుకొని ఈనెల 28 నుండి 30సాయంత్రం 5 గంటల వరకు నిర్మల్ లోని ఇంటి నెం. 7-1-47, పంజేష గల్లీ, బి. అనిల్ ను సంప్రదించ గలరు. గమనిక ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పర్యాటకై ప్రెసిడెంట్ అనిల్ మాన్ పవర్ వెల్ఫేర్ సొసైటీ గారికి సంపూర్ణ అధికారం కలదు. సంప్రదించ వలసిన ఫోన్ నెం 7075750751.

## తాడిచెర్ల-2 పనులు వేగవంతం చేయాలి..

**స్థానికులకు 1000 ఉద్యోగాలు ఇవ్వాలి**

**రిటైర్డ్ సింగరేణి కార్మికులకు 10 వేల కనీస పెన్షన్ కల్పించాలి**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రికి పెద్దపల్లి ఎంపి,తెలంగాణా మంత్రి వినతి**



**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర గనులు మరియు కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామితో కలిసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని సోమవారం న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి అత్యంత కీలకమైన తాడిచెర్ల-2 బొగ్గు గని ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రాజెక్టు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, తాడిచెర్ల-2 ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు కనీసం 1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ (పునరావాసం, పునరుద్ధరణ) ప్యాకేజీ కింద సమగ్ర సౌకర్యాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా, సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన కార్మికులకు కనీస నెలవారీ పెన్షన్ 10 వేల వరకు అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్వల్ప పెన్షన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేలాది మంది రిటైర్డ్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా సింగరేణి సంస్థ అభివృద్ధి, బొగ్గు గనుల విస్తరణ, గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించారు. ఈ అంశాలపై స్పందించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సంబంధిత ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. తాడిచెర్ల-2 ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం, స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు, అలాగే సింగరేణి పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ అంశంపై సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు





## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 27, ( ప్రజాజ్యోతి ).**ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుతో లబ్ధి పొందాలి





**ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి**

**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):**ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికను సోమవారం సందర్శించిన కలెక్టర్, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు మరో మూడు నెలల పాటు కొనసాగే అవకాశమున్నందున రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని, భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందజేయడంతో పాటు పంట అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు.అనంతరం భీమారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ప్రయోగశాల, రిజిస్టర్లు, పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. తదుపరి బెల్లంపల్లి మండలం గురజాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి పాల్గొన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటి అవసరమయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని, సాగు విస్తీర్ణానికి అనుగుణంగా రాయితీ విత్తనాలు, ఎరువులు పొందాలని సూచించారు. అనంతరం బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఫారాలను సేకరించి బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని ఆదేశించారు. అలాగే సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నివారణకు సమన్వయంతో పనిచేయాలి

**మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్**



**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):**ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో వర్షపాతం వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని వైద్యాధికారులతో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని నివారణ చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ముఖ్యంగా మాతా-శిశు సంరక్షణలో గర్భిణులందరినీ 100 శాతం నమోదు చేయడం, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, అధిక ప్రమాద గర్భిణులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం, మాతా-శిశు సంరక్షణ పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని సూచించారు. అలాగే యు-విన్ పోర్టల్‌లో టీకాల వివరాలను 100 శాతం నమోదు చేయాలన్నారు .జాతీయ క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, పోర్టబుల్ ఎక్స్‌రే సేవలను వినియోగించి మారుమూల ప్రాంతాల్లో కూడా వ్యాధిగ్రస్తులను గుర్తించాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు . ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని, గ్రామపంచాయతీ సర్పంచులు, సిబ్బందితో కలిసి దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, మారుమూల ప్రాంతాల్లోని గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని రోజువారీగా పరిశీలించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల నియంత్రణలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను గుర్తించి అవసరమైన మందులు అందించాలని ఆదేశించారు. ఈ వర్షాకాలంలో కలుషిత నీరు, దోమలు, పరిశుభ్రత లోపం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే టెలి మనస్ కార్యక్రమాన్ని వంద శాతం అమలు చేయాలని, మానసిక ఆరోగ్యంపై పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన ఆరోగ్య సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి వైద్యాధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్, ప్రోగ్రాం అధికారి డా. అరుణశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సామాజిక ఆరోగ్య అధికారి కాకిరాల వెంకటేశ్వర్లు, జిల్లా డేటా మేనేజర్ ప్రవళికతో పాటు జిల్లాలోని వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల మల్లారెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటు





బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల మల్లారెడ్డి ఇటీవల అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు . మల్లారెడ్డి మృతికి సంతాపంగా సోమవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో రఘునాథ్ వెరబెల్లి, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత, బీజేపీ రాష్ట్ర నాయకులు గోమాసే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, ఆయన పార్టీకి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మల్లారెడ్డి చిన్న వయసులోనే విద్యాసంస్థలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అలాగే బీజేపీ బలోపేతానికి జిల్లాలో విశేష కృషి చేసి పార్టీ అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని, వారి కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, కొయ్యల ఎమాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, పచ్చ స్వప్న రాణి, గోపతి రాజయ్య, ప్రేమ్ సింగ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్ కోసం సమిష్టి పోరాటం





12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి

ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్

శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్‌టీయూసీ కోర్ కమిటీ ముఖ్య సమావేశం

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి భవిష్యత్ కోసం సమిష్టి పోరాటం చేయాలని, అలాగే 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు .సింగరేణి సంస్థ ప్రస్తుత పరిస్థితులు, సంస్థ విస్తరణ, నూతన బొగ్గు గనుల సాధన, పెండింగ్ హామీల అమలు, 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు ఏర్పాటు తదితర కీలక అంశాలపై ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన ఆయన నివాసంలో ఐఎన్‌టీయూసీ కోర్ కమిటీ ముఖ్య సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి భవిష్యత్ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని బొగ్గు బ్లాకులను సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. కార్మికులకు ఇచ్చిన పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, పర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించాలని, సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, మారుపేర్లు (అలియాస్ నేమ్స్), విజిలెన్స్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, కొత్త బొగ్గు గనుల కేటాయింపుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. సింగరేణి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచడంతో పాటు సంస్థ విస్తరణ ద్వారా యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్మిక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గనుల్లో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదేవిధంగా యూనియన్ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, హైదరాబాద్‌లో జరగనున్న మహాసభలకు కార్యాచరణ రూపొందించడం, అన్ని ఏరియాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం, ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లడం, అవసరమైతే ఉద్యమ కార్యాచరణ చేపట్టడం వంటి అంశాలపై ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో నరసింహ రెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, రామిశెట్టి నరేందర్, రఘుపతి రెడ్డి, జోగ బూచయ్య, వడ్డేపల్లి దాస్, లక్ష్మీపతి గౌడ్, పశునూటి రాజేందర్, ఎం.డి. అక్రమ్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, శేషారత్నం, ఆరేపల్లి శ్రీనివాస్, అల్బర్ట్, కె. సదానందం, సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దేవి భూమయ్య, పేరం శ్రీనివాస్, రజాక్, పీతాంబర్ రావు, జే. వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, కోటేశ్వర్ రావు, క్రాంతి కుమార్, పేరం రమేష్, గరిగే స్వామి, తిరుపతి రాజు, రాపర్తి శ్రీనివాస్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులతో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ భేటీ

తెలంగాణ అభివృద్ధి అంశాలపై ఢిల్లీలో కీలక చర్చలు



**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనులు అండ్ భూగర్భ శాఖల మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లు సోమవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక అండ్ ఉపాధి శాఖ మంత్రి డా. మన్సుఖ్ మాండవీయ, కేంద్ర నైపుణ్యాభివృద్ధి అండ్ వ్యవసాయ పారిశ్రామికత శాఖ మంత్రి జయంత్ చౌదరి, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు రాష్ట్రానికి అవసరమైన కేంద్ర సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఉపాధి అవకాశాల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల బలోపేతం, గనుల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రులను కోరారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా వివరించారు.

## ఆడిట్ అభ్యంతరాల సత్వర పరిష్కారానికి చర్యలు.



**మందమర్రి, జూలై 27(ప్రజాజ్యోతి):** సింగరేణి మందమర్రి ఏరియాలో ఆడిట్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, పనుల్లో పారదర్శకత, వేగం పెంచాలని అధికారులకు సూచించారు. సోమవారం జీఎం కార్యా లయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్నల్ ఆడిట్ సమీక్ష సమావేశంలో సింగరేణి జనరల్ మేనేజర్ (ఎఫ్ అండ్ ఏ--ఇంటర్నల్ ఆడిట్) చుక్కా మురళీధర్ పాల్గొని వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నల్ ఆడిట్ నివేదికలు, ప్రభుత్వ ఆడిట్ గమనింపులు, భూసేకరణ, స్థలాలకు సంబంధించిన అంశాలు, మైనింగ్ స్టోర్స్ నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఆడిట్ అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరిం చాలని, పనితీరులో నాణ్యతతో పాటు జవాబుదారీతనం పెంచా లని సూచించారు.సమావేశం అనంతరం ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది చుక్కా మురళీధర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బెల్లం పల్లి జీఎం ఎం. శ్రీరమేష్, ఎస్వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదిర్, కైరిగూడ ప్రాజెక్టు అధికారి ఎం. నరేందర్, ఎస్ఎస్వో (ఎస్అండ్‌పీసీ) వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం కార్యాలయ ఉన్నతాధికారులు, ఇంటర్నల్ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల నగర కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్షుడిగా తుముల నరేష్..**

**52 మందితో కమిటీ ఏర్పాటు**




**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మంచిర్యాల నగర కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తుముల నరేష్ సంప్రదింపులు జరిపిన అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ ఈ నియామకాలు చేసినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. నూతన కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. కమిటీకి తుముల నరేష్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా వంగపల్లి రవీందర్ రావు, కంకనాల రోజా శ్యాంసుందర్, కొదూరి విజయ్, పెంట రజిత, అంగిడి రాజేష్, బండారి సుధాకర్ లను నియమించారు. ఇక ప్రధాన కార్యదర్శులుగా పుట్ట యశోద, కమటం సతీష్, తేలేటి కిష్టయ్య, పసర్తి అశోక్, గట్టు స్వామి, బండారి వెంకట రమణ, కంకనాల స్వప్న రెడ్డి, ఆకుల స్వామి, అట్నాపురం సతీష్, నజర్లను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా పోలంపల్లి తిరుపతి, సురం సతీష్, మదినేని రమేష్, నలిగేటి కుమార్ యాదవ్, సరితా ఓజా, బింగి రమేష్, వేముల రమేష్, కొక్కుల తిరుపతి యాదవ్, చంద్రయ్య కె, రాజేందర్ ఠాకూర్, ప్రశాంత్ రెన్వా, గడ్డల మధుసూదన్, యాదల సురేష్, వెన్నం రాంచందర్, ఇర్ఫాన్, రావూఫ్, నాగుల లలిత, గజ్జి విజయ్ కుమార్ లను నియమించారు. ఖజానాదారుగా చింతపండు శ్రీనివాస్, అధికార ప్రతినిధులుగా తల్లా సంపత్ రెడ్డి, సుదమల్ల హరికృష్ణ, సోషల్ మీడియా విభాగంలో కందే కృష్ణ, ముక్కెర నగేష్, తివారి మోహిత్లకు బాధ్యతలు అప్పగించారు. కార్యవర్గ సభ్యులుగా సింగరావు శైలేందర్, రసకట్ల నరేందర్, దుస్సా తిరుపతి, నౌండ్ల ప్రసాద్, అర్కల శ్రీనివాస్, కొండ కార్తీక్, లింగారెడ్డి, అల్లుల నాగరాజు, పెద్దపల్లి నరసింహాచారి, రౌతు సాహితి, మహంకాళి విమలలను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుల మార్గదర్శకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, మొత్తం 52 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో బీసీ -- 28 మంది, ఓసీ 12 మంది, ఎస్సీ 9 మంది, మైనారిటీ 3 మందికి ప్రాతినిధ్యం కల్పించినట్లు వెల్లడించారు. నూతన కార్యవర్గ నియామకంతో మంచిర్యాల నగరంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉత్పత్తి వ్యయం తగ్గింపులో శ్రీరాంపూర్ ఏరియా ఆదర్శంగా నిలవాలి

## శ్రీరాంపూర్ ఏరియ జీఎం మునిగంటి శ్రీనివాస్

## మ్యాన్‌పవర్ సమర్థ వినియోగం, ఆడిట్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** ఉత్పత్తి వ్యయం తగ్గింపు, మ్యాన్‌పవర్ సమర్థ వినియోగంలో సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా ఆదర్శంగా నిలవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆకాంక్షించారు. సింగరేణి జనరల్ మేనేజర్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్), ఇంటర్నల్ ఆడిట్ (కార్పొరేట్) మురళీధర్ సమక్షంలో అన్ని గనులు, విభాగాల అధిపతులు, అధికారులతో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాను సందర్శించిన సింగరేణి జనరల్ మేనేజర్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్), ఇంటర్నల్ ఆడిట్ (కార్పొరేట్) మురళీధర్‌కు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు ఘన స్వాగతం పలికి, పూలమొక్క, శాలువాతో సన్మానించారు. గతంలో శ్రీరాంపూర్ ఏరియాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్)గా సేవలందించిన మురళీధర్, ప్రస్తుతం జనరల్ మేనేజర్ హోదాలో తిరిగి రావడం ఆనందదాయకమని అన్నారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో గనుల వారీగా ఆడిట్ రికవరీలు, ఆడిట్ అభ్యంతరాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో ఉపరితల విధుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు భూగర్భ అలవెన్సులు చెల్లింపుపై సమీక్షించారు. ఒక్కరోజు కూడా ఉపరితల విధులు నిర్వహించిన ఉద్యోగులకు భూగర్భ అలవెన్స్ చెల్లించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పొరపాటున చెల్లించినట్లయితే వెంటనే రికవరీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ, ఉత్పత్తి వ్యయం తగ్గింపుపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో తీసుకునే సమర్థ నిర్ణయాల ద్వారానే వ్యయ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. గనుల్లో నూటికి నూరు శాతం మ్యాన్‌పవర్ వినియోగం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే భూగర్భ గనుల్లో ఉపరితల



విధులు నిర్వహించే ఉద్యోగులకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను ప్రతి గనిలో తప్పనిసరిగా నిర్వహించాలని, ఆడిట్ అభ్యంతరాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్), ఇంటర్నల్ ఆడిట్ (కార్పొరేట్) ఇచ్చిన సూచనలను శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని అన్ని గనులు, విభాగాల్లో సమర్థంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల ఆడిట్ రికవరీలు, రికార్డుల నిర్వహణలో పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో-2 టు జనరల్ మేనేజర్ కృష్ణప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) సుమలత, ఎస్ఆర్‌పీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు ప్రాజెక్టు అధికారి సీహెచ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) ఎస్ అనిల్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్) దామోదర్ రావు, ఆర్కే గ్రూప్ ఏజెంట్ ఎన్ శ్రీధర్, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఐకే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి నాగన్న, డిప్యూటీ జనరల్ మేనేజర్ (స్టోర్స్) మల్లయ్య, డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దామోదర్ రావు సేవలు మరువలేనివి

## శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

## పదవీ విరమణ పొందనున్న జీఎం ఎన్. దామోదర్ రావుకు ఘన సత్కారం

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో విశిష్ట సేవలు అందించిన జీఎం (ఈ అండ్ ఎం), సెంట్రల్ వర్క్‌షాప్స్ (కార్పొరేట్) ఎన్. దామోదర్ రావు సేవలు మరువలేనివని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు. ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న ఎన్. దామోదర్ రావు సోమవారం శ్రీరాంపూర్ ఏరియాను సంద ర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మునిగంటి



శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో ఈ అండ్ ఎం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం పదవీ విరమణ సందర్భంగా ఎన్. దామోదర్ రావును శాలువా కప్పి, పూలమొక్క అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో ఎన్. దామోదర్ రావు వివిధ బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేసి విశేష సేవలు అందించారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజ ప్రక్రియేనని, పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో ఆనందంగా ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం కృష్ణప్రసాద్, ఏజీఎం (ఈ అండ్ ఎం) రమణరావు, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, ఏరియా ఇంజనీర్ సురేష్, ఎస్ఆర్‌పీ ఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, ఐకే ఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ రామకృష్ణ, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం (స్టోర్స్) మల్లయ్య, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీహెచ్‌పీ ఇన్‌చార్జి చంద్రలింగం తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు



పెద్దపల్లి మాజీ ఎం పి బోర్లకుంట వెంకటేష్ నేత




**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కు స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి హాజరై విద్యార్థులకు స్కూల్ కిట్లు (బ్యాగులు, నోట్‌బుక్స్, జ్యామెట్రీ బాక్సులు) అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ నేత మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని, ఈ సమయంలోనే జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. విద్య ను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసిస్తే భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, మంచిర్యాల బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బోట్ల సత్యం, కమలాకర్ రావు, తరుణ్ సింగ్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బండి రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన ఆముర్ల కృష్ణ తనకు ఆర్థిక స్థోమత లేదని, తన పిల్లలకు జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రవేశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కన్నెపల్లి మండలానికి చెందిన గాండ్ల మల్లేష్, గాండ్ల తిరుపతి తమ పూర్వీకుల భూమిని కొందరు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, సమగ్ర విచారణ జరిపి నకిలీ పట్టాను రద్దు చేసి తమ పేరిట పట్టా మంజూరు చేయాలని కోరారు. లక్సెట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సురిమిల్ల పెద్దయ్య తన భూమి విస్తీర్ణం ఆన్‌లైన్‌లో తక్కువగా నమోదైందని, దానిని సవరించాలని విజ్ఞప్తి చేశారు. మందమర్రి మండలానికి చెందిన కె. కృష్ణవేణి తాను గురుకుల పాఠశాలల్లో హెల్త్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నానని, ఈ విద్యా సంవత్సరానికి ఆటో రెన్యువల్ చేయాలని కోరారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని రాజేశం ప్రమాదంలో వెన్నుపూస దెబ్బతిన్నందున దివ్యాంగుల బండి మంజూరు చేయాలని కోరగా, మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన బానోత్ రాజు తనకు తెలియకుండా నకిలీ పత్రాలతో తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, విచారణ జరిపి న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌కు చెందిన రవికుమార్ తాను, తన భార్య ఇద్దరూ దివ్యాంగులమని, రెండు పడకగదుల ఇల్లు మరియు అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమల్ల అరుణ్ కుమార్ తన తండ్రి గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తూ మరణించారని, కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య.



**లక్సెట్టిపేట, జూలై 27(ప్రజాజ్యోతి)** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గుండారపు మహేష్ (35) అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు ఎస్ హెచ్ ఓ అన్వర్ సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు వృత్తిరీత్యా వ్యాన్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. ఫైనాన్సులో వ్యాన్ కొనుగోలు చేసి, వ్యాన్ ఈఎంఐ కట్టేందుకు కొంతమంది దగ్గర అప్పులు చేశాడన్నారు. అంతేకాకుండా ఇటీవల వ్యాన్ కుదవపెట్టి కొంత మంది దగ్గర అప్పు చేయగా, మరి కొంతమంది వద్ద తన ఖర్చుల నిమిత్తం సుమారు రూ. 3 లక్షల వరకు అప్పు చేశాడన్నారు. అప్పులు చెల్లించకపోవడంతో మనోవేదనకు గురైనట్లు తెలిపారు. గత మూడు రోజుల క్రితం తన భార్య అనారోగ్యంతో తల్లిగారి ఇంటికి వెళ్ళగా, మృతుడు నిన్న కిరాయికి వెళ్లి వచ్చి చేసిన అప్పులు తీర్చడం భారమై మనస్థాపం చెంది ఇంట్లో చీరతో రేకుల కింద రాడుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య వనిత ఫిర్యాదు మేరకు ఎస్ హెచ్ ఓ అన్వర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదు పత్రాలు స్వీకరించి

**సమస్యలను త్వరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులతో చరవాణి పై మాట్లాడి నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించు కోని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రజలను సూచించిన:బిబి కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్:**



**జూలై 27 సిర్పూర్ టి నియోజకవర్గ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి** కుమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని పోలీస్ కార్యా లయం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వ హించిన గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ నితికా పంత్ జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారుల చరవాణి చరవానిపై మాట్లాడి అవసరమైన సూచనలు చేసి వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు.ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు అండగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

## 25 వేల కి.మీ. బైక్ యాత్ర పూర్తి చేసిన మందమర్రి యువకుడు.

**100 రోజుల్లో దేశవ్యాప్తంగా పర్యటన. 4 చార్‌ధామ్‌లు, 12 జ్యోతిర్లింగాలు, 18 శక్తిపీఠాల దర్శనం.**







**మందమర్రి, జూలై 27 (ప్రజాజ్యోతి):** సింగరేణి ఉద్యోగి, మందమర్రికి చెందిన తెలుగు ట్రావెలర్ హరీష్ దేశవ్యాప్తంగా చేపట్టిన బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి స్వగ్రామానికి చేరుకున్నారు.హీరో హెచ్ఎఫ్ డీలక్స్ బైక్‌పై సుమారు 100 రోజుల్లో 25 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి దేశంలోని పలు ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించారు.ఈ యాత్రలో భాగంగా నాలుగు చార్‌ధామ్‌లు, 12 జ్యోతిర్లింగాలు, 18 శక్తిపీఠాలను దర్శించడంతో పాటు దేశంలోని ఎన్నో చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను ఆస్వాదించారు.భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక విశేషాలను ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో తన 'తెలుగు ట్రావెలర్ హరీష్' యూట్యూబ్ ఛానల్ ద్వారా యాత్రకు సంబంధించిన వీడియోలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ వచ్చారు.సాధారణ బైక్‌పై వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇంత పెద్ద యాత్రను పూర్తి చేయడం పట్ల స్థానికులు హరీష్‌ను అభినందిస్తున్నారు.యువతలో దేశాన్ని స్వయంగా చూసి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచేలా ఆయన యాత్ర ఉందని పలువురు పేర్కొన్నారు.స్వగ్రామమైన మందమర్రికి చేరుకున్న హరీష్‌కు అభిమానులు, స్నేహితులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించి అభినందించారు.పలువురు ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, సామాజికవేత్తలు హరీష్ సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ, మందమర్రికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శారదా దేవి ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అంద జేసిన శుభాకాంక్షలు తెలిపిన

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత**



**జూలై 27, సిర్పూర్(టి) నియోజకవర్గ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాయ స్థాన భవన సముదాయం లో జిల్లా ప్రిన్సిపల్ డ సెషన్స్ జడ్జ్ శారదాదేవి ను సోమవారం జిల్లా కలెక్టర్ కె.హరిత మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా




**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో పోలీస్ కమిషనర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేదా పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు మరింత చేరువై, శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, పారదర్శకమైన సేవలను అందించడమే రామగుండం పోలీస్ కమిషనరేట్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు సంబంధించి న ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పలు సమస్యలపై అటవీశాఖ చీఫ్ సెక్రటరీ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే.



**జన్నారం,జూలై27(ప్రజాజ్యోతి)**ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం సోమవారం రోజున హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ ను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ శాఖ అధికారుల వేధింపులు, అనవసర ఆంక్షలను అరికట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. టైగర్ రిజర్వ్ పరిధిలోని మండలాల్లో ఎకో సెన్సిటివ్ జోన్ అంశంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేస్తూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రోడ్ల అభివృద్ధి పనులకు ఇసుక తీసుకురానివ్వకుండా అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని కావున ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగేందుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.అలాగే రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ల నిర్వహణకు అటవీ శాఖ నుంచి అనవసర అడ్డంకులు కల్పించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల హక్కులు, అభివృద్ధి కార్యక్రమాల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.

## ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి.

**మందమర్రి ఏరియాలోని గనులను పరిశీలించిన సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు.**



**మందమర్రి, జూలై 27 (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సకాలంలో సాధించేలా అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం మందమర్రి ఏరియాలో పర్యటించిన ఆయన రామకృష్ణాపూర్ ఓసిపి ఫేజ్--2, కేకే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్, శాంతిఖని, కాసిపేట--1, కాసిపేట--2 భూగర్భ గనులను పరిశీలించి ఉత్పత్తి, భద్రత, రవాణా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ముందుగా రామకృష్ణాపూర్ ఓసిపి ఫేజ్--2లో గని పరిసరాల్లో చేపడుతున్న అటవీ పునరుద్ధరణ, ఫారెస్ట్ క్లియరెన్స్ పనుల పురోగతిని పరిశీలించారు. అనం తరం కేకే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌లో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను అడిగి తెలు సుకున్నారు. త్రైమాసిక లక్ష్యాలను చేరుకునేలా ఉత్పత్తి వేగాన్ని పెంచడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియో గించుకోవాలని అది .కారులకు సూచిం చారు శాం తిఖని, కాసి పేట--1, కాసి పేట--2 భూగర్భ గనుల మైనింగ్ ప్రణాళికలను సమీ క్షించిన ఆయన, రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూనే ఉత్పత్తి పెంపునకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ గనుల్లోని స్టోవింగ్ బంకర్ల పనితీరును పరిశీలించిన అనంతరం కేకే ఓసిపి రైల్వే సైడింగ్‌ను సందర్శించి బొగ్గు రవాణా పనుల పురోగతిని తనిఖీ చేశారు.ఈ పర్యటనలో మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ, ఎస్‌వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి, డీజీఎం (సర్వే) బుఖ్య దేశాయ్, డీజీఎం (సివిల్) మదీనా భాష, కేకే ఓసిపి మేనేజర్ కె.రామరాజు, క్వాలిటీ అధికారి ప్రదీప్, పీఈ వెంకట వంశీధర్, ఎస్ఎస్‌వో (ఎస్ అండ్ పీసీ) వెంకటేశ్వర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

## అభివృద్ధి పనులు, పన్నుల వసూళ్లపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



**మంచిర్యాల, 27, జూలై (ప్రజాజ్యోతి):**వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పరిధిలోని అన్ని డివిజన్లు, వార్డుల్లో పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి మున్సిపల్ కమిషనర్లతో అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీధి దీపాలు లేని ప్రాంతాలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుని మున్సిపల్ పరిధిలోని ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, అమృత్--2.0 పథకం కింద చేపట్టిన నీటి ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగర అభివృద్ధి నిధులతో చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయాలని, మున్సిపాలిటీల పరిధిలోని పన్ను బకాయిలను 100 శాతం వసూలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని 69 వ రోజుకు చేరుకున్న నిరసన నిరాహార దీక్షలు

**పేపర్ మిల్లు యాజమాన్యం వెంటనే స్పందించి కార్మిక సంఘం**

**గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్**

**సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ (సిఐటియు)**

**ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్:బిబి**



**జూలై 28,సిర్పూర్(టి) కాన్స్టెన్సీ కరస్పాండెంట్ద(ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలోని పేపర్ మిల్ మిల్లులో కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని పరిశ్రమ ప్రధాన గేటు వద్ద కొనసాగుతున్న చేస్తున్న నిరసన నిరాహార దీక్షలు నేటికీ 69 రోజులు గడుస్తున్నప్పటికీ పేపర్ మిల్లు యాజమాన్యానికి నిమ్మకు నీరెత్తినట్లు కూడా అనిపించడం యజమాన్యం పట్టించు కోవడంలేదని అందువలన వ్యక్తం చేస్తారు. సిర్పూర్ పేపర్ మిల్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రధాన గేటు వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో 69వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సిఐటియు ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని ది సిర్పూర్ పేపర్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను 2018 ఆగస్టు నెలలో జేకే పేపర్ లిమిటెడ్ యాజమాన్యం టేకోవర్ చేసిందన్నారు. సంస్థ పునఃప్రారంభమై తొమ్మిది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడంతో వేతన ఒప్పందాలు, సేవా నిబంధనలు మరియు ఇతర కార్మిక సమస్యలు పరిష్కారం కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రధాన గేటు వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు. పేపర్ మిల్ యాజమాన్యం వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి, ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు సంఘంతోనే వేతన ఒప్పందం (అగ్రిమెంట్) చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా ఉన్న హైకోర్టు కేసును పేపర్ మిల్ యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్మికులు ఇప్పటివరకు శాంతియుతంగా తమ నిరసనలను వ్యక్తం చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి కేసును ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టు 3న రిలే నిరాహార దీక్షలు 75వ రోజుకు చేరుతున్న సందర్భంగా 75 మంది కార్మికులతో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. అలాగే ఆగస్టు 10న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ నిర్వహించే దేశవ్యాప్త "జైల్ భరో" కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ పేపర్ మిల్ గేటు ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. సిర్పూర్ పేపర్ మిల్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, వాణిజ్య, వ్యాపార సంఘాలతో కలిసి విస్తృత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రాములు, కో-కన్వీనర్ సి. వెంకటేష్, ఏ.కే. సింగ్, వివిధ కార్మిక సంఘాల నాయకులు షబ్బీర్, కుషణ్ రాజన్న, పి. గణపతి, డి. కనకాచారి, రామిశెట్టి రాజన్న, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోడు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**కేరమేరి జులై 27ప్రజా జ్యోతి** కెరమెరి: అటవీ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి, పోడు రైతుల సాగుకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.కెరమెరి మండలం సుర్ధాపూర్ గ్రామంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆత్రం సుగుణక్క సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.పోడు భూముల్లోకి అటవీ అధికారులు వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే పోడు భూముల్లో విత్తనాలు వేశామని, ఇప్పుడు ఎరువులు వేయడానికి భూముల్లోకి వెళ్తే అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా భూముల చుట్టూ కందకాలు తవ్వడం వల్ల సాగు పనులు పూర్తిగా నిలిచిపోయాయని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. రైతుల సమస్యలను విన్న సుగుణక్క మాట్లాడుతూ, జిల్లాలో పోడు భూములు సాగు చేస్తున్న రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూముల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సుర్ధాపూర్ గ్రామ పోడు రైతుల సమస్యను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్, బోలపటార్ సర్పంచ్ రాథోడ్ మారుతీ, అయూబ్, మహమ్మద్, ఉప్పుల శ్రీనివాస్, గూర్నూలే శంకర్, దొడ్డాజీ, పాలకుర్తి శ్రీనివాస్, శైలని జిలాని, మహబూబ్, శంకర్, నాన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ శారదా దేవి ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అంద జేసి శుభాకాంక్షలు తెలిపిన

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్**



**జూలై 27, సిర్పూర్ (టి) నియోజకవర్గ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాయస్థాన భవన సముదాయంలో జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జ్ శారదాదేవి ను సోమవారం జిల్లా ఎస్పీ నీతిక పంత్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తిర్యాని పోలీసుల ఆధ్వర్యంలో 170 గ్రాముల గంజాయి స్వాధీనం -- 9 మంది నిందితుల అరెస్టు

**జిల్లాలో గంజాయి, విక్రయం, రవాణా మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా కఠిన చట్టరీత్యా చర్యలు కేసులు నమోదు చేస్తాం ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్:బిబి**



**జూలై 27 సిర్పూర్(టి) నియోజకవర్గ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా, ఆదివారం తిర్యాని పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ నిర్వహించారు. విచాణలో సుంగాపూర్ గ్రామానికి చెందిన మిడదొడ్డి కృష్ణ, దుర్గం ప్రశాంత్,ఉల్లిపిట్ట గ్రామానికి చెందిన ముంజం భరత్ గంజాయి సేవించడంతో పాటు ఇతరులకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు.వారి ద్వారా సుంగాపూర్ గ్రామానికి చెందిన మల్కాడి కృష్ణ, ముంజం శ్రీరామ్, బొర్లకుంట కృష్ణంరాజు దుర్గం జీవన్, అదేవిధంగా ఉల్లిపిట్ట గ్రామానికి చెందిన వైరగాడి పుష్పరాజ్, చినార్కర్ నితిన్, బొర్లకుంట సాయికుమార్ వివరాలు తెలుసుకుని వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనలో మొత్తం 9 మంది నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 170 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. సంబంధిత చట్టాల ప్రకారం వీరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భం గా ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి వినియోగం, విక్రయం, రవాణా మరియు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టవిరుద్ధ అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేసి పోలీసు శాఖకు సహకరించాలని డీఎస్పీ అశోక్ కోరారు. జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని డీఎస్పీ అశోక్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# గుర్రాల తాండాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్





**సోనాల జూలై 27 ప్రజా జ్యోతి**సోనాల మండల పరిధిలోని గుర్రాల తాండాలో సోమవారం పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండాలో అమ్మ చేతి తొలిముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు అదేవిధంగా గ్రామంలో జలసిరి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను గూర్చి వివరించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధే ధ్యేయంగా తమ పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు. తాండాలో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ, తాండాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ తేజస్విని అంగన్వాడి టీచర్ గీత , వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, తాండా పెద్దలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాలలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**సోనాల, జులై 27 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన సోనాలలో మాజీ రాష్ట్రపతి, 'మిస్సైల్ మ్యాన్' డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గాజుల పోతన్న మాటాడుతూ... కలాం గారు భారత దేశ యువతకు ఆదర్శమూర్తి అని కొనియాడారు. ఎంతటి ఉన్నత పదవి అధిరోహించినా సామాన్య జీవితాన్ని గడిపిన మహనీయుడని, విజ్ఞానంతోనే దేశాభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మిన గొప్ప దేశభక్తుడని అన్నారు. ఆయన అందించిన స్ఫూర్తితో యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కసిరే పోతన్న, భాషట్టి సుదర్శన్, అమృత రావు పాటిల్, కదార్ల శ్రీనివాస్, షేక్ హైమద్ మరియు గ్రామస్తులు పాల్గొని అబ్దుల్ కలాం సేవలను స్మరించుకున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టు కు న్న ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి

**అదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మేకల జితేందర్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని గతంలో ఆదిలాబాద్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, విమానాశ్రయం భూసేకరణ కోసం 2,278.14 కోట్లను మంజూరు చేయడం పట్ల అదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా మేకల జితేందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలోనే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రేవంత్ రెడ్డిప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయం ఏర్పాటు కావడం వల్ల జిల్లా అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని, పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల తో పాటు ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన విమానాశ్రయ నిర్మాణానికి కీలకమైన భూ సేకరణ కోసం భారీ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరఫున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరఫున మేకల జితేందర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఆదిలాబాద్ అభివృద్ధికి బాటలు వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

# ముధోల్ నియోజకవర్గం లో వైద్య ఆరోగ్యం పై దృష్టి సారించండి

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**భైంసా ఏరియా ఆసుపత్రి 100 పడకలనుంచి 150 పడకల ఆసుపత్రిగాం మార్చాలని విన్నపం భైంసా లో 100 పడకల మెటర్నిటి ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్న పటేల్**









**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 27 ,(ప్రజాజ్యోతి).** పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భైంసా ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి నుంచి 1 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నుకోరారు. సోమవారం హైదరాబాదులో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో ఆరోగ్య శాఖ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా బైంసాలో 100 పడకలతో మెటర్నటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. బైంసా ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్లో ఐదు బెడ్స్ నుండి పది బెడ్స్ గా మార్చి మరింత సేవలు అందేటట్లు చూడాలని కోరారు. కుబీర్ మండలంలో ఎక్కువ గ్రామాలు ఉన్నాయని, గిరిజనులు అధికంగా ఉన్నారని, కుబీర్ ఆస్పత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాల్సిందిగా సమీక్షలో సూచించారు. ముధోల్ ఆసుపత్రి భవన నిర్మాణం గత కొన్నాళ్లుగా పెండింగ్ లో ఉందని, భవన నిర్మాణాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రి తో పాటు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న, వైద్యులు, స్టాఫ్ నర్స్ ఇతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రజలకు అత్యవసరంగా సేవలందించేందుకు కుబీర్, బాసర మండలాల్లో అంబులెన్స్ ఇవ్వడంతో పాటు, బైంసాకు మరొకటి అదనంగా అంబులెన్స్ ఇవ్వాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు మరో ముందడుగు

**భూసేకరణకు నిధులు మం జూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు**

**ధన్యవాదాలు తెలిపిన కంది శ్రీనివాస రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృ త్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నాళ్లు గానో కలలు కంటున్న ఆది లాబాద్ జిల్లా వాసుల ఎ యిర్ పోర్ట్ కల సాకారమ య్యే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వే సిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇ క్కడి ప్రజల ఆకాంక్షలకు అ నుగుణంగా ఆదిలాబాద్ వి మానాశ్రయ భూసేకరణ కో సం కాంగ్రెస్ ప్రభుత్వం తన వాటాగా 2వేల 278.14 కో ట్ల నిధులు మంజూరు చేసిం దని అన్నారు. ఇక కేంద్రంఈ ప్రక్రియను వేగవంతం చేసే లా చర్యలు చేపట్టాలని ఆ యన కోరారు. వెనుకబడిన జిల్లా వాసుల చిర కాల వాం ఛ నెరవేరేలా ఎయిర్ పోర్ట్ కు నిధులు మంజూరు చే స్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆది లాబాద్ నియోజకవర్గ ప్రజ ల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కంది శ్రీని వాస రెడ్డి తెలిపారు.

## లక్ష్మణ చాంద లో విత్తనమేల



**లక్ష్మణ చాంద, జులై 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ ఆదేశాలను అనుసరించి రైతుల విత్తనమేల కార్య క్రమం లక్ష్మణ చాంద మండల కేంద్రంలో ని రైతు వేదిక లో సోమవారం రోజు న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. నాగరాజు పాల్గొని మాట్లాడుతూ సూపర్ ఎల్ ని నో ప్రభావం వలన రానున్న రోజులలో నీటి కొరత ఉండడం మూలంగా భారతీయ వాతావరణ శాఖ సూచనల మేరకు తక్కువ కాల పరిమితి ఆరుతడి పంటలు అయి నటువంటి కంది, పెసర, మినుము,అలసంద మరియు కూరగాయల విత్తనాలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. వాటికి సంబంధిం చినటువంటి స్టాల్స్ ను రైతుల కోసం ఏర్పాటు చేశారు. అలాగే రైతులు యూరియా వాడకం తక్కువ చేసి నానో యూరియా, నానో డిఏపి లాంటి ఎరువులను వాడుకోవాలని రైతులకు సూచించారు. రైతుల యొక్క ప్రత్యక్ష అనుభవాలు ఈ మీటింగ్ ద్వారా రైతులకు తెలిపారు. రైతుల కోసం ఏర్పాటు చేసినటువంటి కూరగాయల విత్తన స్టాల్స్ ను రైతులు సందర్శించి విత్తనాలు కొనుగోలు చేశారు. విత్తన మేలాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వి.పవిత్ర,జి.సుస్మిత కే.మౌనిక, లక్ష్మణ చాంద గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ సంగం వెంకటరాజు, వడ్యాల్ గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్, నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామ సర్పంచ్ రేణి మల్లేష్, మునిపెల్లి గ్రామ సర్పంచ్ సునీత గంగాధర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## నవయుగ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక






**సారంగాపూర్, జులై 27,ప్రజా జ్యోతి** సోమవారం జరిగిన సమావేశంలో నవయుగ యూత్ నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. నూతన కార్యవర్గం: అధ్యక్షుడు: బన్ను ఉపాధ్యక్షుడు: గజేందర్ క్యాషియర్: సి.హెచ్. శ్రీకాంత్ కార్యదర్శి: ఎస్. శ్రీకాం త్ లను ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.వారి నాయకత్వంలో నవయుగ యూత్ మరింత అభివృద్ధి చెందుతూ, యువతను సంఘటితం చేస్తూ, సమాజ సేవలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిసారు.

# బోథ్ నియోజకవర్గంలో వైద్య సేవల విస్తరణకు చర్యలు చేపట్టాలి

--ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

--ఏరియా ఆసుపత్రికి వైద్యుల కేటాయింపు, డయాలసిస్, ట్రౌమా కేర్ సెంటర్ల ఏర్పాటుపై విజ్ఞప్తి





**అదిలాబాద్ బ్యూరో జూలై 27 (ప్రజాజ్యోతి):**బోథ్ నియోజకవర్గంలోని గిరిజన, నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎదురవుతున్న పలు ఆరోగ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సంబంధించి 6 కీలక అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

**1. బోథ్ ఏరియా ఆసుపత్రికి సిబ్బంది, పరికరాలు:**

బోథ్ లో నూతనంగా నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రి భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ.. స్పెషలిస్ట్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామకం జరగక, సి హెచ్ ఎం ఎస్ ఐ డి సి ద్వారా వైద్య పరికరాలు అందక సేవలు ప్రారంభం కాలేదని తెలిపారు. వెంటనే పోస్టులు మంజూరు చేసి పరికరాలు సరఫరా చేయాలని కోరారు.

**2. ఇచ్చోడ పి హెచ్ సి ని 30 పడకల సి హెచ్ సి గా అప్‌గ్రేడ్ చేయాలి:**

మహారాష్ట్ర సరిహద్దులోని ఇచ్చోడ మండలంలో 45,000 జనాభాకు ఒకే పి హెచ్ సి ఉందన్నారు. ఇన్-పేషెంట్ బెడ్లు లేకపోవడంతో రోగులు 80 కిలోమీటర్ల దూరంలోని ఆదిలాబాద్ వెళ్లాల్సి వస్తోందని, కాబట్టి దీనిని 30 పడకల సమాజ ఆరోగ్య కేంద్రంగా ( సి.హెచ్.సి) అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**3. నేరడిగొండ పి హెచ్ సి లో ఇన్-పేషెంట్ భవనం (6 కోట్లు):**

నేరడిగొండ మండలంలో 80 శాతం గిరిజన, నిరుపేద కుటుంబాలే ఉన్నాయని.. ప్రస్తుత పి హెచ్ సిలో ఐ పి సదుపాయం లేకపోవడంతో ప్రసవాలు, అత్యవసర చికిత్సల కోసం 40 కి.మీ ప్రయాణించాల్సి వస్తోందన్నారు. ?6.00 కోట్ల అంచనాతో 30 పడకల ఐ పి భవనం, లేబర్ రూమ్, ఎస్ ఎన్ సి యు మంజూరు చేయాలని కోరారు.

**4. బోథ్, ఇచ్చోడల్లో డయాలసిస్ సేవలు:**

ఈ ప్రాంతాల నుండి 50 మందికి పైగా కిడ్నీ బాధితులు వారానికి 2–3 సార్లు 100 కి.మీ ప్రయాణించి ఆదిలాబాద్ రిమ్స్ కు వెళ్తున్నారని, ప్రయాణ భారం తట్టుకోలేక కొందరు చికిత్సను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోథ్ ఆసుపత్రిలో 4 బెడ్ల డయాలసిస్ యూనిట్ ప్రారంభించాలని, ఇచ్చోడ పి హెచ్ సి లో నూతనంగా 4 బెడ్ల డయాలసిస్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు.

**5. ఎన్ హెచ్ -44 ప్రమాదాల నివారణకు ట్రౌమా కేర్ సెంటర్:**

హైదరాబాద్ – నాగ్పూర్ ( ఎన్.హెచ్ -44) జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, 'గోల్డెన్ అవర్'లో సరైన వైద్యం అందక బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. బోథ్ 100 పడకల ఆసుపత్రిలో 10 బెడ్లతో కూడిన ప్రత్యేక 'ట్రౌమా కేర్ సెంటర్', ×జఖ, ఆపరేషన్ థియేటర్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**6. ప్రత్యేక '108' అంబులెన్స్ కేటాయింపు:**

ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న వాంకిడి, బోథ్ ఎక్స్ రోడ్డు, సీతాగొంది, మన్నూర్ సోనాల బ్లాక్ స్పాట్లను దృష్టిలో ఉంచుకొని అత్యవసర సేవల కోసం ప్రత్యేకంగా '108' అంబులెన్స్‌ను కేటాయించాలని కోరారు. గిరిజన ప్రాంత ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ 6 అత్యవసర సమస్యలపై తక్షణమే స్పందించి, ఆమోద ఆదేశాలు జారీ చేయాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేకంగా కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# విమానశ్రయ భూ సేకరణ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

మాజీ ఎంపీ సోయం బా పూరావు





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లో ఏయిర్పోర్ట్ నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీకి క ట్టు బడి ఈ నిధులు విడుద ల చేశారని మాజీ ఎంపీ సో యం బాపూరావు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత లు తెలిపారు. సోమవారం స్థానిక డిసిసి కార్యాలయం లో పలువురు నాయకుల తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదిలా బాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చెయ్యా లనే పట్టు దలతో ఉన్నార న్నారు. గత బి ఆర్ ఎస్ ప్ర భుత్వం 10 యేండ్లు అధికా రంలో ఉన్నప్పటికీ ఆదిలా బాద్ కు, రాష్ట్రానికి చేసిం దేమి లేదని, కానీ ప్రజా ప్ర భుత్వం ఆదిలాబాద్ లో వి మానశ్రయం నిర్మించడం జ రుగుతుందన్నారు. దింట్లో భాగంగానే నిధులు విడుద ల చేసిందన్నారు. తాను ఎం పీ గా ఉన్నప్పుడే ఆదిలాబా ద్ కు ఎయిర్పోర్ట్ కొరకు ప్ర ధాని మోడీ కి, కేంద్ర మంత్రు లకు ఎన్నో సార్లు కలిసి వి న్నవించడం జరిగిందని గు ర్తు చేశారు. కానీ స్థానిక బీజే పీ నాయకులు తామే ఏయి ర్పోర్టు తీసికొచ్చామని గొప్ప లు చె ప్పుకోవడం విడ్డురం గా ఉందని వ్యాఖ్యానించా రు. అనంతరం స్థానిక నా యకులతో కలిసి టపాసు లు పేల్చి మిఠాయిలు తిని పించుకొని సంబరాలు చేసు కున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖా న్, పట్టణ అధ్యక్షులు కిజార్ పాషా, ఆత్మ చేర్మెన్ గిమ్మ సంతోష్, మైనారిటీ చేర్మెన్ షాహిద్, సంజీవ్ రెడ్డి, గోవర్ధ న్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వికలాంగుల కేంద్రానికి నిత్యవసర సరుకులు అందజేత




**బోథ్, జూలై 27 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఎస్ వి.మానవ మందిర్ మానసిక వికలాంగుల ఆశ్రమానికి నిత్యవసర సరుకులు మండల కేంద్రానికి చెందిన వార్డు మెంబర్ మెడిచేల్మ రూప ప్రవీణ్ అందజేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకొని తన వంతుగా సహాయం చేసినట్లుగా పేర్కొన్నారు. ఈ చిన్న పాటి సహాయం తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు.

## ఘనంగా బోనాలు



**బోథ్, జూలై 27 (ప్రజా జ్యోతి)**బోథ్ పట్టణంలోని సన్‌షైన్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ తెలుగు వేషధారణలో పాల్గొని, బోనాలు సమర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ అర్షద్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. కరస్పాండెంట్ రవి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు.

## పరారీలో ఉదయ్ కృష్ణారెడ్డి...

**హైదరాబాద్ :** అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆల్ ఇండియా సర్వీస్‌కు ఎంపికై, దేశానికి రక్షణగా నిలవాల్సిన ఒక ట్రైనీ ఐపీఎస్ అధికారి వరుస తప్పిదాలతో తన భవిష్యత్తును తానే స్వయంగా ప్రమాదంలో పడేసుకుంటున్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న సమయంలో చోటుచేసుకున్న వివాదం నుంచి ఇప్పటివరకు ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. లీగల్ అడ్వైజ్ తీసుకుని బాధ్యతాయుతంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సిన అధికారి.. ముందస్తు ప్రణాళిక లేకుండా తొందరపాటు నిర్ణయాలు

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీల నిర్మాణం




సెప్టెంబర్ 9న నూతన కమి టీల ఆధ్వర్యంలో భారీ బ హిరంగ సభ

ఎమ్మార్పీఎస్ అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి నంద కుమార్ మాదిగ




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** త్వరితగతిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీల నిర్మాణం చేపట్టి సెప్టెంబర్ 9న నూతన కమిటీల ఆధ్వ ర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎమ్మా ర్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా ఇ న్చార్జ్ నందకుమార్ మాదిగ తెలిపారు. ఈ సభకుఎమ్మా ర్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎ త్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సోమ వారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో న్యూ అంబేద్కర్ భవ నంలో దండోరా కార్యకర్త ఆ రెల్లి మల్లేష్ మాదిగ సమన్వ యం చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సదస్సుకుము చేశారని అన్నారు.అదే సందర్భంలో సమాజం పట్ల బాధ్యతతో మానవత దృక్ప థంతో ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి సాధించిన విజయాలలో ఆరోగ్యశ్రీ, వృ ద్ధులు వికలాంగులు, వితం తుల ఆసర పెన్షన్లు, ఆకలి కేకల నినాదంతో బియ్యం కోట పెంపు, ఎస్సీ, ఎస్టీ అ ట్రాసిటీ యాక్ట్ యధాతథ అ మలు, మహిళలపై దాడుల నేపథ్యంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు, అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రకుల పేదలకు ఎక్కడ అన్యాయం జరిగినా వారి పక్షాన బలమై న సామాజిక గొంతుగావారు అండగా నిలబడుతూ కృషి చేశారని, సమాజం పాటు, దేశంలోని బలమైన సామా జిక సంఘముగా ఏర్పడి నేడు రాష్ట్రపతుల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అ ధినేతల వరకు ఎన్నో సంద ర్భాలలో అభినందనలు పొందారు. సామాజిక చైత న్యం కలిగినటువంటి



మంద కృష్ణ మాదిగ రానున్న రోజు ల్లో ఆర్థికంగా, రాజకీయం గా, జాతిని చైతన్యం చేస్తూ సమాజంలో అన్ని వర్గాల సంక్షేమంకై మరో ప్రజా ఉద్య మాలకు రాజ్యాధికార లక్ష్యా లకు ప్రయాణం అవుతున్న తరుణంలో మనమంతా క లిసికట్టుగా ఆయన అడు గుజాడల్లో నడుస్తూ కమిటీ ల నిర్మాణాన్ని పటిష్టంగా చే స్తూ సెప్టెంబర్ 9న వరంగల్ నగరంలో నూతన పరిచయ కమిటీల భారీ బహిరంగ స భ నిర్వహించడం జరుగు తుందని, ఇప్పటి నుండి అందరు సిద్ధమై గ్రామ స్థా యిలో మండల స్థాయిలో నిర్మాణంలో భాగస్వామ్యం అవుతూ నూతన కమిటీల ను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో సీని యర్ నాయకులు, కాశీబ్లీ బాలాజీ మాదిగ, ఆరెల్లి మ ల్లేష్, ఆరేపల్లి గణేష్ మాది గ, ఇండ్ల ఎల్లన్న మాదిగ, గొ ట్టిముక్కుల మధుకర్, పసు ల వేణు మాదిగ, గోనె ఆడే ల్లు మాదిగ,ఉప్పులేని శీను, కొత్తపల్లి రాజేశ్వర్, రోడ్డ గం గన్న, కడదారపు భూమన్న, చిప్పకుర్తి విజయ్, జామ్ లే నాందేవ్ రవి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కునికస కోలాం గ్రామంలో పోడు చేస్తున్న రైతులకు అ టవీ, పోడుహక్కు పత్రాలు ఇవ్వాలి



జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు దీపలక్ష్మి, మడావి గ ణేష్

జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు వినతి

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** గాదిగూడ మండలంలోని కునికస కొలాం గ్రామంలో పోడు సాగు చేస్తున్న రైతు లకు అటవీ హక్కు, పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దీప ల క్ష్మి, మడావి గణేష్ లు డి మాండ్ చేశారు. సోమవా రం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, ప్రగతిశీల ప్ర జాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గాదిగూడ మం డలంలోని కునికస కోలాం గూడా గ్రామంలో పోడు వ్య వసాయం చేస్తున్న రైతులకు అటవీ హక్కు పత్రాలు ఇ వ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష ప్రధా న కార్యదర్శులు దీపలక్ష్మి మడావి గణేష్ లు మాట్లా డుతూ గాది గూడ మండ లం కునికస కొలాంగూడా, గ్రామంలో పోడు చేస్తున్నా రైతులకు అటవీ హక్కు ప త్రాలు ఇవ్వాలని గత కొన్ని దశాబ్దాలుగా పోడు రైతులు పోడు వ్యవసాయం చేస్తున్న ప్పటికీ అటవీ హక్కు పత్రా లు ఇవ్వకపోవడం అనేది సిగ్గు చేటని విమర్శించారు. అధికారులు, మంత్రులు, ఆ దివాసులకు పథకాలన్నీస్తు న్నామని చెప్పడం తప్ప ఆ పథకాలు ఆదివాసులకు అందడం లేదని అన్నారు. అదిలాబాద్ జిల్లా అంటేనే ఆదివాసుల జిల్లా, పోడు చే స్తున్నటువంటి



గాదిగూడ మండలంలోని కునికస కో లాంగూడా ఆదివాసులకు వెంటనే అటవీ హక్కు పత్రా లు ఇవ్వాలని అఖిల భార త రైతు కూలీ సంఘం (ఏ ఐకెఎంఎస్ ) ప్రగతి శీల ప్ర జాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డిమాండ్ చేశారు. అటవీ హక్కు పత్రా లు ఇవ్వని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని అ ధికారులకు మంత్రులకు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆనంద రావ్, భీమ్ రావు, రాము, దేవురావ్, రాజు, నాగోరావ్, అంబుబాయి, జంగుబాయి, అయ్యుబాయి, జంగుబా యి, లక్ష్మీబాయి, మాన్కిబా యి, జైతీబాయి, గిరిజబా యి, తదితరులు పాల్గొన్నా రు.

# గిరిజన నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఆటంక పరుస్తున్న

టైగర్ జోన్ సమస్యలు పరిష్కరించాలి



అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ కు వినతించిన డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

**ఖానాపూర్ జూలై 27(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో అభివృద్ధిని ఆటంకపరుస్తున్న టైగర్ జోన్ సమస్యను పరిష్కరించి అభివృద్ధి కి బాట వేయాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ అహమ్మద్ నదీమ్ ను హైదరాబాద్ లోని సచివాలయంలో సోమవారం సాయంత్రం కలిసి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడమబొజ్జు పటేల్ పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గల టైగర్ రిజర్వు జోన్ పరిధిలోని మండలాల్లో ఎకో సెన్సిటివ్ జోన్ అంశంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని బొజ్జు పటేల్ వివరించారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని టైగర్ జోన్ లో గల తన ఖానాపూర్ నియోజకవర్గం ఇమిడి ఉందని దీంతో అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రోడ్ల నిర్మాణాలకు పలు రకాల ఇసుక మొరం ఇతర వాటిని తెచ్చుకోవడానికి పేద గిరిజనులకు ఇబ్బంది కరంగా మారిందని దీంతో అభివృద్ధి జరగడం లేదని ఆవేదన చెందారు దీంతోపాటు అటవీ శాఖ అధికారులు వేధింపులు ఆపాలని అనవసర ఆంక్షలు ఎత్తివేసి ప్రజలకు న్యాయం చేయాలని అభివృద్ధిపనులకు ఆటంకాలు కలగకుండా ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ కోరారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులను అభినందించి న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లోని గచ్చిబౌ లిలో నిర్వహించిన పోటీల లో పాల్గొని, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధిం చిన ఆదిలాబాదు గ్రామీణ మండలం బంగారుగూడ ఆదర్శ పాఠశాల విద్యార్థు లను జిల్లా కలెక్టర్ రాజర్షిషా సోమవారం కలెక్టరేట్ కార్యా లయంలో ప్రత్యేకంగా అభి నందించారు. టైక్వాండో వి భాగంలో రికార్డు సాధించిన 9వ తరగతి విద్యార్థిని చైత్ర, కూచిపూడి విభాగంలో రికా ర్డు నెలకొల్పిన ఇంట ర్మీడి యట్ విద్యార్థిని సంజనలు సాధించిన పురస్కారాలను తన చేతుల మీదుగా వారి కి బహూకరించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను అడి గి తెలుసుకొని, తగు సూచ నలు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, జడ్పీ ఎస్ఎస్ బరంపూర్ ప్రధానో పాధ్యాయురాలు ప్రత్యూష, టైక్వాండో శిక్షకులు జి.ప్రవీ ణ్, ఉపాధ్యాయులు చిందం ఆశన్న, విద్యార్థుల తల్లిదం డ్రులు మంజుల, నితిన్ కు మార్, తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించా లి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)**ఃప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులను నిర్దేశిత గడు వులోగా ప్రాధాన్యతతో పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆ దేశించారు. సోమవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరిం చారు. ఇందిరమ్మ ఇళ్లు, పిం ఛన్లు, ఉపాధి హామీ, భూ భారతి సమస్యలపై మొత్తం 97 అర్జీలు అందినట్లు తెలి పారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి ఫిర్యాదులను 30 రోజుల్లో గా, అప్పీల్ కేసులను మూ డు రోజుల్లోగా పరిష్కరించా లని స్పష్టం చేశారు. సమ స్యలు పునరావృత్తం కాకుం డా శాశ్వత పరిష్కారాలు చూపాలని, అలసత్వం వ హిస్తే కఠిన చర్యలు తప్పవ ని హెచ్చరించారు. క్షేత్ర స్థా యి పరిశీలన పూర్తి చేసి వి వరాలను పోర్టల్‌లో ఎప్పటి కప్పుడు నవీ కరించాలని అ ధికారులను ఆదేశించారు. అనంతరం పదేళ్లుగా పరి ష్కారం కాని తన పట్టా భూ మి సమస్యను పరిష్కరించి నందుకు గాను భీంపూర్ గ్రా మానికి చెందిన భారే కళావ తి, కుటుంబ సభ్యులు, గ్రా మస్తులు కలెక్టర్ ను ఈ సం దర్భంగా సన్మానించారు.

**29న జీపీల పాలనపై ప్ర త్యేక సమీక్ష**

అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ,గ్రామపం చాయతీల అభివృద్ధి, పాల నా పురోగతిపై ఈ నెల 29 న మండల ప్రత్యేక అధికా రులు, ఎంపీడీఓల ఆధ్వ ర్యంలో సమీక్షా సమావేశా లు నిర్వహించనున్నట్లు తె లిపారు. ప్రతి 45 రోజులకు ఒకసారి ఈ సమావేశాలు తప్పనిసరిగా ఏర్పాటు చే యాలన్నారు. సమీక్షలో జీ పీ యాప్ నిర్వహణ, తడి–పొడి చెత్త వేరుచేసే విధా నం, పారిశుధ్యం, జల్ జీవ న్ మిషన్, ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నివార ణపై చర్చించనున్నారు. త హసీల్దార్లు, వైద్యులు, వ్యవ సాయ అధికారులతో సహా ముఖ్య శాఖల అధికారులు ఈ సమావేశాలకు హాజరు కావాలని, చర్చించిన వివరా లను నివేదిక రూపంలో డిపిఓ, జడ్పీ సీఈఓలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఏవో వర్ణ, జడ్పీ సీఈఓ రవి, డిపిఓ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ముద్దుబిడ్డ వంశీ పైడిపల్లి దర్శకుని పుట్టినరోజు సంబరాలు



**ఖానాపూర్, జూలై 27 (ప్రజా జ్యోతి )** సిని మహాలోకంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన దర్శకులు ఖానాపూర్ ముద్దుబిడ్డ, వంశీ పైడిపల్లి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద అభిమానులు ఘనంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి అందరిలో కలివిడిగా తిరిగి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిమాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు కుమారులు సినీ డైరెక్టర్ అవార్డు గ్రహీత వంశీ మరిన్ని విజయాలను సాధించి, తెలుగు సినీ పరిశ్రమకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ జహీరుద్దీన్, బీసీ రమేష్, శెట్టి సతీష్, పడాల పూర్ణచందర్, సతీష్ రావు దేశ్ పాండే మైలారపు గంగాధర్, కొక్కొండ రాజు, కొమిరె సుమన్, కొమురయ్య, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా విమానాశ్రయ పనులు పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి పాదిత జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్(సివిల్––వైమానిక దళ సంయుక్త విమానాశ్ర యం) నిర్మాణానికి సంబం ధించిన భూసేకరణ, మౌలిక వసతుల కల్పన, శాఖల స మన్వయ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో విమానాశ్రయ నిర్మా ణానికి సంబంధించిన భూ సేకరణ, రహదారి మళ్లింపు, విద్యుత్ టవర్లు, తాగునీటి వ్యవస్థలు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై వివిధ శాఖల అధికారులతో కలెక్ట ర్ సమగ్ర సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్ర భుత్వం ఈ ప్రతిష్టాత్మక ప్రా జెక్టుకు రూ.2,278.14 కోట్ల అంచనా వ్యయంతో పరిపా లనా అనుమతులు మం జూరు చేసిందన్నారు. మొ త్తం 2,009.23 ఎకరాల వి స్తీర్ణంలో భారత వైమానిక ద ళ శిక్షణ కేంద్రంతో పాటు పౌ ర విమానయాన సేవలు, ఎంఆర్ఓ (మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్) సదుపాయాలు, కార్గో కాం ప్లెక్సులు ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు.ప్రాజెక్టు అమలులో భాగంగా భూ సేకరణ, పరిహారం చెల్లింపు లు, శాఖల పరిధిలోని మౌ లిక వసతుల మళ్లింపు ప నులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఆ దిలాబాద్––అనుకుంట రహ దారి మళ్లింపు పనులను రూ.35 కోట్లతో చేపట్టనున్న ట్లు తెలిపారు. అలాగే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ పరిధిలోని 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ టవర్ల మళ్లింపుకు రూ.310 కోట్లు కేటాయించినట్లు పే ర్కొన్నారు. ఇరిగేషన్, మిష న్ భగీరథ శాఖల పరిధిలోని వాగుల మళ్లింపు, తాగునీ టి వ్యవస్థల పునర్ని ర్మాణా నికి అవస రమైన నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.



భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతం గా పూర్తి చేసి అర్హులైన భూ యజమానులకు నిబంధన ల మేరకు పరిహారం చెల్లిం చాలని కలెక్టర్ ఆదేశించా రు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా పనులను గడువు లోపు పూర్తి చేయాలని స్ప ష్టం చేశారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు ఆర్. ఎస్. చిత్రు, రాజేశ్వర్, డి ప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, స ర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డీ ప్రభాకర్, ఆర్ అండ్ బి ఎస్ఈ వెంకట వేణు, వి ద్యుత్ శాఖ ఎస్ఈ శేషారా వు, నీటి పారుదల శాఖ ఎ స్ఈ ప్రభు కళ్యాణ్, ము న్సిపల్ కమిషనర్ జగదీ శ్వర్ గౌడ్, సబ్ రిజిస్ట్రార్ శ్రీలత, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్, ఇరిగేషన్, మి షన్ భగీరథ శాఖల అధికా రులు, తదితరులు పాల్గొ న్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉ ల్లంఘించిన వ్యక్తికి రూ.25 వేల జరిమానా

**అక్రమంగా మద్యం విక్రయి స్తున్న వ్యక్తిపై చర్యలు**

**బైండోవర్‌లో ఉన్నవారు ని బంధనలు తప్పనిసరిగా పా టించాలి**

**ఇచ్చోడ ఎస్హెచ్ఓ కె నరేష్ కుమార్**



**ఇచ్చోడ, జూలై 27, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం ముక్రా బి గ్రామానికి చెందిన నింది తుడు నైతం సంజీవ్ కుమా ర్ ం/శీ సోమ్రావు అనే వ్యక్తి గతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కేసు లో నింది తుడుగా ఉన్న సందర్భంలో అతనిని బైండోవర్ చేయ డంతో, నిబంధనలు ఉల్లం ఘించి మరల అను మతు లేకుండా మద్యం విక్రయిస్తు న్న కేసులో పట్టుబడ్డాడు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి అదే తరహా నేరానికి పాల్పడిన ట్లు గుర్తించిన ఇచ్చోడ పోలీ సులు అతనిపై చర్యలు చేప ట్టి, బైండోవర్ నిబంధనల ఉ ల్లంఘనకు సంబంధించి ఇ చ్చోడ తహసీల్దార్ (ఎంఆర్ ఓ) కార్యాలయానికి నివేదిక పంపారు. దీనిపై విచారణ అనంతరం సంబంధిత నిం దితుడికి తహసిల్దార్ రూ. 25,000 జరిమానా విధించ గా, ఆ మొత్తాన్ని చెల్లించిన ట్లు ఇచ్చోడ ఎస్హెచ్ఓ కె నరే ష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడు తూ, బైండోవర్‌లో ఉన్న వ్య క్తులు నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, వాటి ని ఉల్లంఘించి మళ్లీ నేరాల కు పాల్పడితే జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూ డా విధించబడుతుందని హె చ్చరించారు. ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే లేదా చట్టవిరుద్ధ కార్యకలా పాలకు పాల్పడకుండా బా ధ్యతాయుతంగా వ్యవహ రించాలని సూచిం చారు.

# బెటాలియన్ సిబ్బంది క్రమ శిక్షణ, ప్రతిభ అభినంద నీ యం










**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** బెటాలియన్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడలు, ఎస్ డీఆర్ఎఫ్ ప్రాణ రక్షణ చర్యలు, శాంతిభద్రతల పరి రక్షణలో విశేష ప్రతిభ కనబ రచడం అభినంద నీ యమ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ఆదిలాబాదు గ్రామీణ మం దలం యాపల్ గూడ 2వ తె లంగాణ స్పెషల్ పోలీస్ (టీ జీఎస్పీ) బెటాలియన్‌లో ని ర్వహించిన 'వార్షిక క్రీడా మ హోత్సవం--2026' ము గిం పు వేడుకలకు ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా టెన్నిస్ కోర్ట్ ను ప్రారంభించి, వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబ రిచి విజేతలుగా నిలిచిన క్రీ డాకారులకు ఆయన ట్రోఫీ లు, ప్రశంసా పత్రాలు అంద జేసి అభినందించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు కం టే భాగస్వామ్యమే ముఖ్య మని, నిరంతరం క్రీడల్లో పా ల్గొనడం వల్ల ఒత్తిడి దూర మై పనిలో సమర్థత పెరుగు తుందని పేర్కొన్నారు. ఇక్క డి 914 మంది సిబ్బంది చూ పే క్రమశిక్షణ వారి పిల్లలకు మార్గదర్శకంగా నిలుస్తుంద న్నారు. గతంలో వచ్చిన ప తకాల స్ఫూర్తితో రాబోయే రాష్ట్ర స్థాయి క్రీడల్లోనూ మె డల్స్ సాధించాలని ఆకాం క్షించారు. బెటాలియన్ అ భివృద్ధికి జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తూ, కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన అధికా రులు, సిబ్బందిని అభినం దించారు. ఈ కార్యక్రమంలో బె టాలియన్ కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి, అసిస్టెం ట్ కమాండెంట్లు ఎ.జె.పి. నారాయణ, రఘునాథ్ చౌ హాన్, శ్రీనివాస్ రావు, ఇతర అధికారులు, ఆర్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, బెటాలియన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు.

# బహిరంగ మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లు, కళాశాలలు, వాటి మై దానాలు, ప్రభుత్వ భవనా లు, బహిరంగ ప్రదేశాల్లో మ ద్యం సేవిస్తే క్రిమినల్ కేసులు నమోదు, వాహనాలు సీజ్ ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీ స్ స్టేషన్‌లో కేసు నమోదు -- నిందితుడు అరెస్ట్ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లు, కళాశాలలు, వాటి మై దానాలు, ప్రభుత్వ భవనా లు, ప్రభుత్వ స్థలాలు, బహి రంగ ప్రదేశాల్లో మద్యం సే వించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబా ద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం రాత్రి ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రా హ్మణవాడ ప్రభుత్వ పాఠశా ల ఆవరణలో మద్యం సేవి స్తున్న వ్యక్తి పై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పోలీసులను గమనించి ప రారయ్యే ప్రయత్నం చేసిన బ్రాహ్మణవాడకు చెందిన జు బేర్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని అత నిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బహి రంగ ప్రదేశాల్లో మద్యం సేవి స్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, విద్యాసంస్థల ఆవరణలను అపవిత్రం చే యడం వంటి చర్యలను ఎ ట్టి పరిస్థితుల్లోనూ సహించ బోమని డీఎస్పీ స్పష్టం చేశా రు. ఇటువంటి ఘటనల్లో పట్టుబడిన వారిపై చట్టపర మైన చర్యలతో పాటు వారు ఉపయోగించిన వాహనాల ను కూడా సీజ్ చేయడం జ రుగుతుందని తెలిపారు. ఆ దిలాబాద్ సబ్‌డివిజన్ పరి ధిలో ఓపెన్ డ్రింకింగ్‌ను పూ ర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక గస్తీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నా యని, ప్రజలు కూడా బహి రంగ మద్యం సేవించే వారి గురించి సమీప పోలీస్ స్టేష న్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాల ని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## యూరియా బుకింగ్ లో ప్రభుత్వం కీలక నిర్ణయం

**కూచాడి శ్రీహరి రావు**



**లక్ష్మణ చాంద, జూలై 27** (ప్రజా జ్యోతి నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని మామడ మరియు లక్ష్మణ చాంద మండలాల రైతులకు యూరియా బుకింగ్ విష యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియో జకవర్గ ఇన్‌చార్జి కె. శ్రీహరి రావు అన్నారు. ఇప్ప టి వరకు రైతులు ఫర్టిలైజర్ యాప్‌లో యూరియాను తమకు కేటాయించిన సంబంధిత పీఏసీఎస్ పరిధిలో మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉండేది. దీంతో కొంతమంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇప్పుడు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, ఇకపై మామడ మరియు లక్ష్మణచాంద మండలాలను ఒకే క్లస్టర్‌గా పరిగణించి, ఈ రెండు మండలాలకు చెందిన రైతులు ఏ మండలంలోని పీఏసీఎస్ లేదా గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రంలోనైనా ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడింది. ఈ నిర్ణయం వల్ల రైతులకు సమయం, ప్రయాణ ఖర్చు ఆదా కావడంతో పాటు యూరియా సకాలంలో అందుబాటులోకి వస్తుందని శ్రీహరి రావు పేర్కొన్నారు. రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి, వ్యవసాయ శాఖ కమిషనర్ గారికి కె. శ్రీహరి రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు.

## విజయ్ బాటలో ధనుష్...

**చెన్నై :** తమిళ చిత్రసీమలో స్టార్ హీరోల రాజకీయ అరంగేట్రం కొత్తేమీ కాదు. ఓఓజీ, జయలలిత కాలం నుంచి నేటి విజయ్ వరకు ఎంతోమంది కోలీవుడ్ స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఇదే బాటలో ధనుష్ కూడా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. తాజాగా తన అభిమానులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్‌లో కాకరేపుతున్నాయి. తన ఫ్యాన్ బేస్‌ను ప్రత్యక్ష రాజకీయాల వైపు మళ్లించేందుకే ఆయన ఈ ప్లాన్ వేస్తున్నారనే చర్చ మొదలైంది. అభిమానులను ఉద్దేశించి ధనుష్ మాట్లాడుతూ.. ఇంతమంది ఒకే చోట కలవడం చిన్న విషయం కాదు. మీ ఐక్యతలో ఎంతో శక్తి ఉంది. ఆ శక్తిని కేవలం సినిమా వేడుకలకు, ఆడియో లాంచ్‌లకే పరిమితం చేయకండి. ఆ బలాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించండి. మీ మీ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను గర్వపడేలా మీ ఆర్గనైజేషన్ పనిచేయాలి అని పిలుపునిచ్చారు. పైకి ఇది కేవలం సేవా కార్యక్రమాల పిలుపులా కనిపించినా.. దీని వెనుక పెద్ద పొలిటికల్ స్కెచ్ ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో విజయ్ కూడా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల్లోకి దించి, ఆ తర్వాతే తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రకటించారు.?ఇప్పుడు ధనుష్ కూడా తన అభిమాన సంఘాలను గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు దగ్గర చేయడం చూస్తుంటే.. ఆయన కూడా సైలెంట్‌గా భవిష్యత్ రాజకీయాలకు పునాదులు వేసుకుంటున్నారనే వార్తలకు బలం చేకూరుతోంది. సినిమాల్లో వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంటూనే, మరోవైపు ధనుష్ వేస్తున్న ఈ పొలిటికల్ అడుగులు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి

# ప్రజా సమస్యలను బాధ్యత గా పరిష్కరించాలి





**ప్రతి ఫిర్యాదుపై సత్వర చ ర్యలు తీసుకోవాలి**
**అధికారులకు ఆదేశాలుజిపోలీసు ముఖ్య కార్యాల యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో 28 ఫిర్యాదుల స్వీకరణ**
**అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని 87126599 73 వాట్సాప్ నంబర్‌కు పం పండి**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27, (ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యలను బాధ్య తగా స్వీకరించి, సత్వర పరి ష్కారానికి చర్యలు తీసుకో వాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపా రు. ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజా ఫిర్యాదుల కా ర్యక్రమంలో భాగంగా సోమ వారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించి న కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి వచ్చిన 28 మంది ఫిర్యాదుదారుల నుం చి జిల్లా ఎస్పీ నేరుగా విన తులు స్వీకరించారు. ఫిర్యా దులను పరిశీలించిన అనం తరం సంబంధిత పోలీసు అ ధికారులతో ఫోన్‌లో మాట్లా డి, ప్రతి ఫిర్యాదుపై చట్టప రంగా వేగవంతమైన చర్య లు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదే శించారు. ఈ సందర్భంగా అందిన ఫిర్యాదుల్లో కుటుం బ వివాదాలు, భార్యాభర్తల సమస్యలు, మోసాలకు సం బంధించిన కేసులు, దర్యా ప్తు అంశాలు, తల్లిదండ్రుల సమస్యలు తదితర అంశా లు ఉన్నట్లు తెలిపారు. జి ల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతి రేక చర్యలు లేదా ప్రజా శాం తిభద్రతలకు భంగం కలిగిం చే సంఘటనలు గమనించి న వెంటనే జిల్లా ఎస్పీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న 8712 659973 వాట్సాప్ నంబర్ కు సమాచారం అందించాల ని, సమాచారం ఇచ్చిన వా రి వివరాలను పూర్తిగా గో ప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీసీ కొండ రాజు, ప్ర జా ఫిర్యాదుల విభాగం అధి కారి జైస్వాల్ కవిత, సిబ్బం ది సునీల్ తదితరులు పా ల్గొన్నారు.

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది. ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.
ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా, వెండర్ ఎంపికలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనుంది. అలాగే పోర్టల్‌లో భూముల వివరాల డేటా భద్రత, వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో కూడా ఆరా తీయనుంది. పోర్టల్ డిజైన్, సాంకేతిక లోపాలు, వాటి వల్ల ప్రజలకు లేదా ప్రభుత్వానికి ఎదురైన సమస్యలను కూడా పరిశీలించనుంది. అనధికార లావాదేవీలు, రెవెన్యూ నష్టానికి దారితీసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్న ఎస్ఈటీ, ఈ వ్యవహారంలో విదేశీ సంస్థల ప్రమేయం ఉందా అనే కోణాన్ని కూడా పరిశీలించనుంది. విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుంది. అవసరమైతే మధ్యంతర నివేదికలను కూడా అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక విచారణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత ఏర్పడింది.

## సిరిసిల్లలో ఏఐ టీచర్

**సిరిసిల్ల :** తెలంగాణ విద్యారంగంలో మరో వినూత్న అడుగు పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోనే తొలి హ్యూమనాయిడ్ రోబో టీచర్ అందుబాటులోకి వచ్చింది. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఈ రోబో టీచర్‌ను పాఠశాలకు బహుమతిగా అందించారు. బెంగళూరుకు చెందిన ఇండస్ సంస్థ రూపొందించిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ విద్యార్థులతో నేరుగా సంభాషించడంతోపాటు.. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.. పాఠ్యాంశాలను సులభంగా వివరించడం వంటి ప్రత్యేక సామర్థ్యాలను కలిగి ఉంది. ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన బోధన అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రోబో టీచర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆ హ్యూమనాయిడ్ రోబో టీచర్‌తో మాట్లాడేందుకు, సందేహాలు అడగేందుకు ఆసక్తి చూపగా.. కొత్త తరహా ఏఐ బోధన వారిని చాలా బాగా ఆకర్షించింది. విజువల్ ప్రజెంటేషన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సమాధానాలతో పాఠాలను మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కార్పొరేట్, ఇంటర్నేషనల్ లెవెల్ టెక్నాలజీ విద్యను చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఇండస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. శాస్త్ర విజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ విప్లవానికి ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ నాంది పలుకుతుందని.. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ తరహా సదుపాయాలు విస్తరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బీమా అమలు చేయాలని బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ కార్మికుల ధర్నా

తాండూర్ : మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. యూనియన్ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ దారులకు 2024 ఒప్పందం ప్రకారం 70 ఏళ్లలోపు పెన్షనర్లకు రూ. 30లక్షల ప్రమాద బీమా. రూ. 10లక్షల సహజ మరణ బీమా కల్పించడంలో బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా యూనియన్ బ్యాంక్ యజమాన్యం సింగరేణి రిటైర్డ్ బొగ్గు పెన్షన్ దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం, పది రోజుల్లోగా తమకు బీమా సౌకర్యం కల్పించకపోతే జిల్లా వ్యాప్తంగా

## ఎక్స్‌టార్షన్‌కు పాల్పడిన నిందితులు అరెస్ట్ రిమాండ్

**హాస్టల్ వార్డెన్‌ను బెదిరించి పలుమార్లు డబ్బులు వసూ లు చేసిన ఇద్దరు నిందితు లు డబ్బులు ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతా మని బెదిరింపులు ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్**

**ఉట్నూర్, జూలై,27,( ప్రజా జ్యోతి)** ఉట్నూర్ పట్టణంలోని ప్ర భుత్వ గిరిజన బాలుర కళాశాల హాస్టల్ వార్డెన్ నుంచి బలవంతంగా డబ్బు లు వసూలు చేసి, మరింత డబ్బు ఇవ్వాలని బెదిరించి న ఇద్దరు నిందితులను అరె స్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్ తెలిపారు. వివ రా ల్లోకి వెళితే, ఉట్నూర్ ప్రభు త్వ గిరిజన బాలుర కళాశా ల హాస్టల్ వార్డెన్‌గా పనిచే స్తున్న ఫిర్యాదుదారుని వద్ద కు గత కొద్ది రోజులుగా నిం దితులు ఫోన్ కాల్స్ చేసి ఒ క కార్యక్రమం పేరుతో డబ్బు లు ఇవ్వాలని ఒత్తిడి తెస్తూ, ఈ నెల 26వ తేదీన హాస్టల్ కు వెళ్లిన నిందితులు రూ.5, 000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఇవ్వకపోతే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమో దు చేయించి పదేళ్లు జైలుకు పంపిస్తామని బెదిరించారు. గత ఆరు నెలల్లో ఇదే విధం గా రెండు సార్లు రూ.3,000 చొప్పున మొత్తం రూ.6,00 0 వసూలు చేసినట్లు ఫిర్యా దులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు ఉట్నూర్ పోలీస్ స్టే ష న్‌లో క్రైం నెం.267/ 20 26గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 32 9(4), 308(6) తో/ఓ 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యా ప్తులో నిందితుల ప్రమేయం నిర్ధారణ కావడంతో వారిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎ దుట హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది.

**అరెస్టు చేసిన నిందితులు**

ఎ1: నేతావత్ రాందాస్ ఏ నాయక్ (53) o/శ దివం గత రూప్లా, పాత ఉట్నూ ర్.ఎ2: నేతావత్ జై ల్‌సింగ్ ఏ జెల్‌సింగ్ (28) o/శ రాం దాస్ నాయక్, నివాసం: పాత ఉట్నూర్. బెదిరింపులు, బలవంతపు వసూళ్లు (ఎక్స్‌టార్షన్) వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్ హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా బెదిరింపులకు గురైనట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న త్రిపుర బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్

**రంగారెడ్డి** త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్లో సమతామూర్తి (స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు. భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు. సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.